# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం 13 జూన్ 2025 పేజీలు 8

## డీఎన్ఏ టెస్టులు చేశాకే మృతులను ప్రకటిస్తాం

- అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదంపై అమిత్ షా దిగ్భ్రాంతి
- ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర హోంమంత్రి
- విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నట్లు వెల్లడి




-3 లో

## రైతుల సమస్యలకు.. సత్వర పరిష్కారం..

### మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- మేడ్చల్ మండలం శ్రీరంగవరం, అత్వేలిలో భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులు..
- సదస్సులను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..
- రైతుల భూ సమస్యలు వెంటనే పరిష్కరించి భరోసా కల్పించాలన్న అదనపు కలెక్టర్..
- ధరణీపై ఉన్న అపోహలు.. భూ భారతిపై లేకుండా అధికారులే నివృత్తి చేయాలి..
- అధికారులు రైతులతో సౌమ్యంగా వ్యవహరించాలని సూచన..

-2 లో



## చార్మినార్, ఫలక్‌నుమా వద్ద మెట్రో పనులకు బ్రేక్

### హైకోర్టు కీలక ఆదేశాలు!

- హైదరాబాద్ మెట్రో రెండో దశ పనులకు హైకోర్టు తాత్కాలిక బ్రేక్
- చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ దగ్గర పనులు ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు
- వారసత్వ కట్టడాలకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ పిల్
- పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ వరకు నిర్మాణ పనులు చేపట్టవద్దని స్పష్టం
- యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మెట్రో రైలు రెండో దశ పనులకు వారసత్వ కట్టడాల వద్ద అవరోధం ఎదురైంది. చారిత్రక చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి మెట్రో నిర్మాణ పనులు చేపట్టరాదని తెలంగాణ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశంపై పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులను వారసత్వ కట్టడాల పరిరక్షణకు సంబంధించి ఎలాంటి అధ్యయనం చేపట్టకుండానే ప్రారంభిస్తున్నారని యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్



హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, మెట్రో రెండో

-3 లో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

### 36 మంది అధికారులకు కొత్త పోస్టింగ్‌లు

- తెలంగాణలో పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారుల బదిలీలు
- మొత్తం 36 మంది అధికారులకు స్థానచలనం కల్పిస్తూ ఉత్తర్వులు
- హైదరాబాద్ కొత్త కలెక్టర్‌గా హరిచందన దాసరి నియామకం
- పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ జిల్లాల కలెక్టర్ల మార్పు
- కీలక శాఖలకు నూతన సారథులు, తక్షణమే బాధ్యతలు చేపట్టాలని ఆదేశం

-3 లో

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్ర పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ద్వారా మొత్తం 36 మంది ఐఏఎస్ అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు. వీరిలో పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ శాఖల అధిపతులు, జిల్లా కలెక్టర్లు ఉన్నారు.




## ఈ ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది

- మోదీ పాలనలో దేశం గర్వించేలా అభివృద్ధి జరిగిందన్న ఈటల
- ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాలుగో స్థానానికి తెచ్చామని వ్యాఖ్య
- కేంద్ర నిధులపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని మండిపాటు

హైదరాబాద్ పెన్ పవర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా సాగిస్తున్న సుపరిపాలన ప్రతి భారత పౌరుడు గర్వపడేలా ఉందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శామీర్‌పేట్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల మాట్లాడుతూ... 2014కు ముందు దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేదని, దేశాభివృద్ధి

-3 లో



- మేడ్చల్ మండలం శ్రీరంగవరం, అత్వేలిలో భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులు..
- సదస్సులను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..
- రైతుల భూ సమస్యలు వెంటనే పరిష్కరించి భరోసా కల్పించాలన్న అదనపు కలెక్టర్..
- ధరణీపై ఉన్న అపోహాలు.. భూ భారతిపై లేకుండా అధికారులే నివృత్తి చేయాలి..
- అధికారులు రైతులతో సౌమ్యంగా వ్యవహరించాలని సూచన..

శ్రీరంగవరం గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న విజయేందర్ రెడ్డి..




# రైతుల సమస్యలకు... సత్వర పరిష్కారం

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



మేడ్చల్ అత్వేలిలో రెవెన్యూ సదస్సును సందర్శించిన అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 12:** రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా తక్షణ పరిష్కారం చూపాలని, రైతులకు ప్రభుత్వంపై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యతను రైతులకు వివరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు.. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం మేడ్చల్ మండ్షులంలోని శ్రీరంగవరం, అత్వేల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటనలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్‌లను సక్రమంగా నిర్వహించేందుకు, అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా, నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబంధిత డాక్యూమెంట్లను జతచేయాలని సూచనలు చేయాలని సూచించారు.. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులతో స్పష్టం చేశారు.. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..




సదస్సు నిర్వహణ, రైతుల అర్జీలపై సిబ్బందిని అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్..

## ఈ ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది

- మొదటి పేజీ తరువాయి

బీజేపీతోనే సాధ్యమని ప్రజలు నమ్మి అధికారం అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. "సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను అద్భుతంగా నిలబెట్టి, ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమతో ప్రపంచ దేశాలతో భారత్‌కు స్నేహపూర్వక సంబంధాలు మెరుగయ్యాయి" అని తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారత మహిళల బొట్టు తుడిచి, భర్తలను వారి కళ్ల ముందే చంపిన దుశ్చర్యకు మోదీ ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా గట్టిగా ప్రతీకారం తీర్చుకుందని ఆయన గుర్తుచేశారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఈటల వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నప్పటికీ... రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం సహకరించడం లేదని అబద్ధపు ప్రచారం చేయడం దారుణమని ఆయన విమర్శించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే విజయరామారావు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో ముందుంటుందని, అయితే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రచారంలో కొంత వెనుకబడి ఉందని అభిప్రాయపడ్డారు. "గత కాంగ్రెస్ హయాంలో మంత్రులు కుంభకోణాలు, దోపిడీలకు పాల్పడి ఇప్పటికీ జైలు జీవితం గడుపుతున్నారు. కానీ, బీజేపీ ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తోంది" అని ఆయన అన్నారు. మోదీ అధికారంలోకి రాకముందు దేశంలో నిరుద్యోగం, ఆర్థిక సమస్యలు తీవ్రంగా ఉండేవని, మహిళా రిజర్వేషన్లు, మహిళా బిల్లు ద్వారా ప్రధాని మోదీ దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేశారని కొనియాడారు. దేశంలోని మారుమూల గ్రామాలకు సైతం మరుగుదొడ్లు నిర్మించిన ఘనత మోదీకే చెందుతుందని విజయరామారావు పేర్కొన్నారు.

## గుజరాత్‌లో పెను విషాదం.. జనావాసాలపై కుప్పకూలిన విమానం

హైదరాబాద్ పెన్ పవర్: గుజరాత్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. అహ్మదాబాద్‌లో విమానం కుప్పకూలిపోయింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన ఫ్లైట్ నెంబర్ ఏఐ-171 విమానం మేఘానిలో కుప్పకూలిపోయింది. టేకాఫ్ అయిన నిమిషాల్లోనే సివిల్ ఆసుపత్రి సమీపంలో జనావాసాలపై కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. అయితే, విమానం కూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఫ్లైట్ భూమిని తాకగానే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం పెద్ద ఎత్తున పొగ ఎగసిపడింది. సమాచారం అందుకున్న అధికారులు హుటా హుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాద తీవ్రతను బట్టి మృతుల సంఖ్య ఎక్కువగానే ఉంటుందని జాతీయ మీడియా పేర్కొంటోంది.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు:

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్. శ్రీధర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆయనకు గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. లోకేశ్ కుమార్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా, నవీన్ మిత్తల్ ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రకాశ్ నియమితులయ్యారు. శశాంక్ గోయల్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు.

హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి నియమితులయ్యారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ స్పెషల్ సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ)గా రాజీవ్‌గాంధీ హనుమంతుకు బాధ్యతలు అప్పగించారు. సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, ఆర్అండ్ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడు నియమితులయ్యారు. సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఇ.నవీన్ నికోలస్‌ను ప్రభుత్వం నియమించింది.

టి. వినయ్ కృష్ణారెడ్డి నిజామాబాద్ కలెక్టర్‌గా, సృజన మహిళాశిశుసంక్షేమశాఖ డైరెక్టర్‌గా (అదనపు బాధ్యతలు), ఎల్.శివశంకర్ వ్యవసాయ సహకార శాఖ సంయుక్త కార్యదర్శిగా (విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు) నియమితులయ్యారు. సిద్దిపేట కలెక్టర్‌గా కె.హైమావతి, సింగరేణి డైరెక్టర్‌గా పి.గౌతమ్, ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. మత్స్యశాఖ డైరెక్టర్‌గా కె.నిఖిల, పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) వల్లూరు క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా పి.ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శిగా ప్రియాంక ఆల, సంగారెడ్డి కలెక్టర్‌గా పి.ప్రావిణ్య, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్, పౌరసరఫరాలశాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్ నియమితులయ్యారు.

## చార్మినార్, ఫలక్‌నుమా వద్ద మెట్రో పనులకు బ్రేక్

# హైకోర్టు కీలక ఆదేశాలు!

- మొదటి పేజీ తరువాయి

దశ పనుల వల్ల చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్‌తో పాటు పురానీ హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్‌పురా టూంబ్ వంటి అనేక చారిత్రక కట్టడాల భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై సమగ్రమైన అధ్యయనం నిర్వహించకుండా పనులు చేపట్టడం సరికాదని ఆయన వాదించారు. హెరిటేజ్ పరిరక్షణ నిపుణులు, పట్టణ ప్రణాళికా విభాగం నిపుణులు, పర్యావరణవేత్తలు, స్థానిక ప్రజల ప్రతినిధులతో కూడిన స్వతంత్ర కమిటీ ద్వారా అధ్యయనం చేయించాలని కోరారు. తెలంగాణ వారసత్వ కట్టడాల పరిరక్షణ చట్టం, కేంద్ర పురావస్తు శాఖ చట్టంలోని నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే పనులు కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైలు పనులను నిలిపివేయాలని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఈ అంశంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి మూడు వారాల సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. తదుపరి విచారణ జరిగే వరకు చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదని స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# డీఎన్ఏ టెస్టులు చేశాకే మృతులను ప్రకటిస్తాం

హైదరాబాద్ పెన్ పవర్: అహ్మదాబాద్‌లో గురువారం చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన అహ్మదాబాద్‌కు చేరుకుని, ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రులలో పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ దుర్ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విచారాన్ని నింపిందని తెలిపారు. క్షతగాత్రులను పరామర్శించిన సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, "ఈ ఘటనతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది" అని తన ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారని ఆయన వెల్లడించారు. "విమాన ప్రమాదం నుంచి ఒకరు క్షేమంగా బయటపడినట్లు తెలిసింది. నేను అతడిని కలిశాను" అని అమిత్ షా తెలిపారు. మృతుల గుర్తింపు ప్రక్రియ గురించి వివరిస్తూ, "మృతుల గురించి తెలుసుకొనేందుకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నాం. డీఎన్ఏ టెస్టులు పూర్తి చేసి, నిర్ధారించుకున్న తర్వాతే మృతుల వివరాలను అధికారికంగా ప్రకటిస్తాం" అని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు.

# ఆ 5 నిమిషాల్లో ఏం జరిగింది: విమాన ప్రమాదానికి కారణాలు ఇవే..!

హైదరాబాద్ పెన్ పవర్:గుజరాత్?లో ఘోరవిమానం ప్రమాదం..అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లో క్రాష్.. ప్రమాదంలో మొత్తం 242 మంది ప్రాణాలు..గురువారం(జూన్ 12) అహ్మదాబాద్ లో ఏం జరిగింది. టేకాఫ్ అయిన నిమిషాల్లో విమానం ఎలా కూలింది??..

DGCA తెలిపిన వివరాల ప్రకారం.. అహ్మదాబాద్ నుంచి మధ్యాహ్నం1:38 గంటలకు బోయింగ్787 డ్రీమ్‌లైనర్ విమానం రన్‌వే 23 నుండి బయలుదేరింది. టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే కూలిపోయింది. టేకాఫ్ అయిన వెంటనే 625 అడుగుల ఎత్తులో, 174 నాట్ల వేగంతో నిమిషానికి 895 అడుగులు ఎత్తుల ప్రయాణించి ఎయిర్ పోర్టు సరిహద్దు గోడ సమీపంలో జనవాసాల్లో కుప్పకూలింది. విమానంలో మొత్తం 242 మంది ఉన్నారు.వీరిలో 232 మంది ప్రయాణీకులు, 2 మంది పైలట్లు, 10 మంది క్యాబిన్ క్రూ సభ్యులు ఉన్నారు. మాజీ గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా




ఈ విమానంలో ఉన్నట్లు తెలుస్తోంది. విమానంలో 53 మంది బ్రిటిష్ పౌరులు ఉన్నట్లు సమాచారం. విమానం విమానాశ్రయం పరిసర గోడను ఢీకొని, రిహాయిషీ ప్రాంతంలోని ఐజీబీ గ్రౌండ్ సమీపంలో కుప్పకూలింది. ఘటనా స్థలం నుంచి దట్టమైన పొగలు ఆకాశంలో కనిపించాయి. ప్రమాదంలో అనేక ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది.. ఇంకా వివరాలుతెలియాల్సి ఉంది. విమానంలోని చాలా భాగాలు కాలిపోయాయి.విమానం ఢీకొన్న భవనం కూడా కూడా భారీగా ధ్వంసమైంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్న సివిల్ హాస్పిటల్ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. గాయపడిన వారికి తక్షణ సంరక్షణ అందేలా వైద్యుల సెలవులను రద్దు చేశారు.

## చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి

# రాష్ట్రాన్ని దిగజార్చావు : హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్ పెన్ పవర్:అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలకులు అధోగతి పాల్జేశారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఎట్లుండే తెలంగాణ ఎట్లయ్యిందని, మీరు చెప్పిన మార్పు ఇదేనా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల్లో చెత్తను తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దికుమాలిన స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చావని ధ్వజమెత్తారు. పెట్రోల్ పంపుల్లో డీజిల్‌ను ఉద్దెరకు పోయడం లేదని, అప్పు పుడుతలేదని, సెక్రటరీలు ట్రాక్టర్ తాళాలను అధికారులకు అప్పగించే పరిస్థితికి తెచ్చావని విమర్శించారు. ఏడాదిన్నరగా నిధులు ఇవ్వకుంటే గ్రామ పాలన ఎలా సాధ్యమవుతుంది? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి చేతగానితనం పంచాయతీ అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి శాపంగా మారుతున్నదని మండిపడ్డారు. కేసీఆర్ గ్రామ పంచాయతీలను దేశం గర్వించే దిశగా తీర్చిదిద్దితే, ఇప్పుడు రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యం వల్ల పంచాయతీలు కునారిల్లుతున్నాయని విమర్శించారు. పంచాయతీల సంఖ్యను 12,941కి చేర్చి, ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపారని గుర్తుచేశారు. ప్రస్తుతం నిధుల్లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటు పడిందని, నెలనెలా నిధుల్లేక నిర్వహణను గాలికొదిలేయడంతో గ్రామాలు మురికి కూపాలుగా మారాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు.

**బీఆర్ఎస్ పాలనలో మహర్దశ:**

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా వానాకాలం



ప్రారంభంలోనే ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కింద పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పంచాయతీలకు నెలనెలా రూ.275 కోట్ల నిధులను పంచాయతీలకు విడుదల చేశామని, మొత్తంగా ఏటా రూ.3,330 కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు. పట్టణాల పారిశు ద్ధ్య నిర్వహణ కోసం ఏటా అదనంగా రూ.1,700 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

అంధకారంలో గ్రామాలు:

కాలిపోయిన వీధి దీపాలు మార్చడానికి నిధుల్లేక అనేక గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సొంత జేబు నుంచి డబ్బులు ఖర్చు చెయ్యలేక, ఆ ఆర్థిక భా రాన్ని మోయలేక పంచాయతీ కార్యార్శు లు మూకుమ్మడిగా సెలవులు పెట్టే దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ప్రతినెలా 1వ తేదీనే జీతాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ సర్కారు ఆచరణలో మాత్రం విఫలమవుతున్నదని మండిపడ్డారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులకు రెండు నెలల జీతాలు అందక నిరసన వ్యక్తంచేస్తున్నారని పేర్కొన్నారు. నిధుల విడుదలలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నదని విమర్శించారు. పాలన గాలికొదిలేసి ముగ్గురు మంత్రులకు పోర్టు ఫోలియోలు కేటాయించేందుకు మూడురోజులుగా ఢిల్లీలో తిప్పవేశారని సీఎం, మంత్రులకు చురకలంటించారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ వ్యవస్థను తిరిగి గాడిన పెట్టాలని డిమాండ్ చేశారు.

## గుజరాత్ విమాన ప్రమాదం పై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

హైదరాబాద్ పెన్ పవర్: గుజరాత్ విమాన ప్రమాదం పై ప్రధాని మోదీ స్పందించారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద ఘటనపై ఆరా తీశారు. ఘటనాస్థలి వద్ద సహాయక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాదు ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రులను ప్రధాని ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం సమయంలో అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన ఫ్లైట్ నెంబర్ ఏఐ-171 విమానం మేఘానిలో కుప్పకూలిపోయింది. టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే సివిల్ ఆసుపత్రి సమీపంలో జనావాసాలపై కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. అయితే, విమానం కూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సమాచారం అందుకున్న అధికారులు హుటా హుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాద తీవ్రతను బట్టి మృతుల సంఖ్య ఎక్కువగానే ఉంటుందని జాతీయ మీడియా పేర్కొంటోంది.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం...

హైదరాబాద్ పెన్ పవర్:మండల కేంద్రమైన చాగలమర్రి లోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం అంగన్వాడి టీచర్లు చిన్నపిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం వేద పండితుల సమక్షంలో వేదమంత్రాల మధ్య చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ సిడిపిఓ తేజస్విని, మండల సూపర్వైజర్ సుశీల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్వాడి పిలుస్తోంది అనే కార్యక్రమం ద్వారా అంగన్వాడి బడి ఈడు పిల్లలను అంగన్వాడి రికార్డులలో నమోదు చేసుకుంటున్నామన్నారు. ఇంటింటా వెళ్లి అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. పూర్వ ప్రాథమిక విద్యనుంచే ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు అంగన్వాడి కేంద్రాలే పునాదులు అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కేంద్రాలలో వైద్య సేవలతో పాటు టీకాలు వేయించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని కూడా సకాలంలో పొందాలన్నారు. మాత శిశు సంరక్షణ ఐసిడిఎస్ లక్ష్యం అని వారు తెలిపారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు చంద్రకళ, హసీనా, వహీదా, ఇందుమతి, కాకి సుజాత, మై మూన్, మా బు చాన్, రహమత్, సువర్ణ, కళావతి, రెహనా, అంగన్వాడి సహాయకులు మేరీ, సుజాత, మా బు చాన్, దిల్షాద్ ,గుర్రమ్మ , అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు, వారి పిల్లలు తదితరులు పాల్గొన్నారు

### ఎన్నికల హామీలను అమలుపరచడంలో
# కూటమి ప్రభుత్వం విఫలం

హైదరాబాద్ పెన్ పవర్: సార్వత్రిక శాసనసభ,పార్లమెంటు లకు సంబంధించిన ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి పార్టీలు పూర్తిగా విఫలం చెందాయని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ అన్నారు.గురువారం జీ.ఎర్రగుడి గ్రామంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఒక సంవత్సరం అవుతున్నా ఇంతవరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలైన 50 సంవత్సరాల దాటిన బీసీలకు పింఛన్ మంజూరు చేస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు.18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ 1500 ఇస్తానన్న హామీ నెరవేర్చలేదన్నారు. ఉచిత బస్సు హామీ నెరవేర్చలేదన్నారు. రైతులకు రూ 20 వేలు ఇస్తామన్న ఇంతవరకు ఒక్క రూపాయి రైతు ఖాతాలోకి జమ చేయలేదన్నారు.ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా నిరుద్యోగులకు ఇవ్వలేదన్నారు.రూ 3 వేలు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదన్నారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కూడా చెల్లించలేదన్నారు.కనీసం ఒక రేషన్ కార్డు కానీ,ఒక పక్కా గృహం కానీ,ఒక కొత్త పింఛన్ గాని కూటమి ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు.ఇవేకాక ఇంకా 124 హామీలు ఇచ్చారని వాటిలో ఏ ఒక్కటి హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఎన్నికల హామీలను నెరవేర్చిన తర్వాత టిడిపి నాయకులు సంబరాలు చేసుకోవాలని,ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడంతో ప్రజలు కూటమి పార్టీలపై విసిగించుకుంటున్నారని అన్నారు.ఈ హామీలు అమలు చేసే దాకా వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతుందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ తెలిపారు.

## పసుపుమయమైన పత్తికొండ

హైదరాబాద్ పెన్ పవర్: కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి కావడంతో కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీను నిర్వహించారు. గురువారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని స్థానిక టిడిపి కార్యాలయం నుండి నాలుగు స్తంభాల సర్కిల్ వరకు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీను వారు నిర్వహించారు.ఈ ర్యాలీ సందర్భంగా పత్తికొండ మొత్తం పసుపుమయంగా మారిపోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్,టిడిపి నాయకులు అనిల్ చౌదరి లు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తప్పకుండా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని వారు తెలియజేశారు. వైసిపి వారు బురద చల్లే రాజకీయాలను మానుకోవాలని వారు హితవు పలికారు. పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు రామకృష్ణ,తిరుమలేష్, మధు, ఆదినారాయణ,షఫీ,సూరి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

కరీంనగర్: పోలీస్ మున్సిపల్ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం




కరీంనగర్ మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఆమె సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గురువారం నిర్వహించిన సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కూడా ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. సనా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్‌పేయి మాట్లాడుతూ. 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ డోకా లేని పంట



హైదరాబాద్ పెన్ పవర్: నారాయణ రావు పేట మండలం గోపులాపూర్ లో అయిల్ ఫామ్ తోట లో తొలి గెలల కోత కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గోన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ పనికి సత్ఫలితమే వచ్చినప్పుడే నిజమైన సంతృప్తి సార్థకత. సిద్దిపేట రైతుల్లో నమ్మకం. స్థిరమైన ఆదాయం కొరకే అయిల్ ఫామ్ సాగు. కండ్ల ముందు రైతులు పలితాలు అనుభవిస్తుంటే ఒకవైపు సంతోషము కలుగుతుంది, మరోవైపు నా కల నిజమైంది. ఆయిల్ పామ్ డొకా లేని పంట. భారత దేశంలో ఎక్కడ లేని ఆయిల్ పామ్ ప్యాక్టరీ నీ నర్మీట లో 350కోట్ల తో నిర్మిస్తున్నాం. ఆయిల్ పామ్ పంటకు రాళ్ల వాన వరం, చీడపీడల బాధ లేదు. అశ్వారావుపేట లో రైతుల తరహాలో సిద్దిపేట రైతులు అభివృద్ధి చెందాలని నా కోరిక. ఈ పంటకు చాలా సబ్సిడీలు ఉన్నాయి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పంట సుమారు 30ఏండ్ల వరకు ఉంటుంది,రాను రాను ఆదాయం కూడా పెరుగుతుంది. అయిల్ పామ్ సాగు వల్ల స్థిరమైన ఆదాయం వస్తుంది. రైతు పరిస్థితి ఆరాటకు మీద ముళ్ళు వంటింది, ఆయిల్ పామ్ సాగు వల్ల ఉద్యోగి జీవితం తరహాలో 30ఏండ్ల పాటు ఆదాయం వస్తుంది. కేంద్ర ప్రభుత్వం రిఫైనరీలకు కొమ్ము కాస్తుందా రైతులకు కొమ్ము కాస్తుందా చెప్పాలి. కేంద్రం ఏడాదిలో లక్షా కోట్ల నూనె గింజలను ఇతర దేశాల నుండి కొనుగోలు చేస్తోంది. కాంగ్రెస్ వచ్చాక ఆయిల్ పామ్ పంటను పట్టించుకోవడం లేదు బిఆర్ఎస్ హయాంలోనే సాగు పెరిగింది. వరిపంట వేస్తే రెండు పంటలకు 50వేలు వస్తే ఆయిల్ పామ్ సాగు వల్ల లక్ష 50వేల లాభం వస్తుందని అన్నారు.

జిల్లాలోనే ఈ గ్రామ 50మంది రైతులు 150ఎకరాలు అతి ఎక్కువగా ఆయిల్ పామ్ సాగు చేశారు. ఈ మండల రైతులు ఇంకా ఎక్కువగా ఆయిల్ పామ్ సాగు చేయాలి. పదవులు ఉంటాయి పోతాయి, రైతులకు సేవ చేయడం అనేది చరిత్రలో శాశ్వతంగా ఉంటుంది. యువత ఆన్ లైన్ గేమ్స్ ఆడి జీవితాలు నాశనం చేసుకొంటున్నారు. యువత గంజాయి వ్యసనాలకు దూరంగా ఉండండని అన్నారు.

## కొలిమిగుండ్ల టిడిపి కార్యాలయంలో సంబరాలు...



**హైదరాబాద్ పెన్ పవర్:**కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచన మేరకు మండల టిడిపి అధ్యక్షుడు మూలె రామేశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి ఇరువురి సంయుక్త ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా కొలిమిగుండ్ల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గత వైసిపి ప్రభుత్వాన్ని పారద్రోలి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. కొలిమిగుండ్ల మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్ని విధాలుగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఎం.వి. శివరామిరెడ్డి, అంబటి జయలక్ష్మిరెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు రమణమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, చల్లా పుల్లయ్య, టైలర్ రాముడు, రవికుమార్ ఇంకా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ ఆరా

**హైదరాబాద్ పెన్ పవర్:**గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే, ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో గురువారం ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద వివరాలు, సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయం అధికారికంగా వెల్లడించింది.క్షేత్రస్థాయిలో సహాయక, పునరావాస కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించేందుకు తాను తక్షణమే అహ్మదాబాద్‌కు బయలుదేరుతున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధానమంత్రి, ప్రమాద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను వెంటనే అందించాలని మంత్రికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ప్రమాద విషయం తెలియగానే, అన్ని సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయని, సమన్వయంతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. నగరంలోని మేఘాణి ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు కిలోమీటర్ల దూరం వరకు వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రమాద సమయంలో విమానంలో సుమారు 290 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం దాదాపు 300 మంది ప్రయాణికులను తీసుకెళ్లగల సామర్థ్యం కలది. లండన్‌కు సుదూర ప్రయాణం కావడంతో విమానంలో పూర్తిస్థాయిలో ఇంధనం నింపి ఉంది. ఈ కారణంగానే, విమానం కూలిపోయిన వెంటనే భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు.ప్రమాద విషయం తెలిసిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు, అగ్నిమాపక శకటాలు, అంబులెన్సులు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.

# 3 నెలల రేషన్ ఇంకా తీసుకోలేదా

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొన్ని చోట్ల స్టాక్ లేకపోవడంతో సమస్యలు తలెత్తాయి. రేషన్ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

రేషన్ పంపిణీ గడువు ముగిస్తే, ఇక రేషన్ తీసుకోలేమని కంగారు పడుతున్నారు. ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రేషన్ పంపిణీ గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ జూన్ 30వ తేదీలోపు వారి కోటా పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 3 నెలల స్టాక్ అందుబాటులో ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అన్ని రేషన్ షాపులు పని చేస్తాయన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చౌక ధరల దుకాణాలు తెరిచే ఉంటాయని అధికారులు వెల్లడించారు.

హైదరాబాద్ జిల్లా పరిధిలో దాదాపు 48శాతం కార్డుదారులకు 3 నెలల రేషన్ సరుకులను



పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి కార్డు దారునికి రేషన్ సరుకులు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. కార్డుదారులు రేషన్ బియ్యాన్ని ఎవరికైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యం విక్రయించిన వారు పట్టుబడితే కార్డు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 3 నెలల రేషన్ ను జూన్ లోనే పంపిణీ చేయాలని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. కేంద్రం సూచనలతో తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. జూన్, జూలై, ఆగస్ట్ కోటా సన్న బియ్యాన్ని ఈ నెలలోనే పంపిణీ చేస్తోంది. బయోమెట్రిక్ ద్వారా నెలనెలకు ధ్రువీకరణ వేర్వేరుగా చేయాలని అధికారులు సూచించారు.

# రేవంతే తెలంగాణ రాష్ట్రానికి శత్రువు

**హైదరాబాద్ పెన్ పవర్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఢిల్లీ లో చిట్ చాట్ చేశారు. గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీ లో గులాం గురి చేస్తున్నట్లు ఆయన తీరు ఉందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.

మంత్రుల శాఖల కేటాయింపు కోసం,కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్ కోసం రెండు రోజులు ఢిల్లీ లో పడిగాపులు కాసి అపాయింట్మెంట్ దొరకని ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్ కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్ సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీ లు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి లో ఈటల రాజేందర్ ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డి ని నిలబెట్టారు. కిషన్ రెడ్డి ని గెలిపించడానికి బిఆరేస్ లో ఉన్న దానం ని సికింద్రాబాద్ లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డి కి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్ కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ పై పోటీకి నిలిపారని అన్నారు.

ఇలా నిజామాబాద్ లో అరవింద్ పై,మెదక్ లో రఘునందన్ పై ,ఆదిలాబాద్ లో నగేష్ లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బలహీన అభ్యర్థులను నిలబెట్టాడు.

8 బీజేపీ ఎంపీ లలో 7 మందిని రేవంత్ రెడ్డి ఏ గెలిపించారు. బీజేపీ ని పెంచటానికి బీజేపీ ఎంపీ లు గెలిచిన చోట నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాలో రేవంత్ రెడ్డి మంత్రి పదవులు ఇవ్వడం లేదు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డి పై ఈగ వాలనివ్వడం లేదు. స్వయంగా ప్రధాని మంత్రి మోడీ గారు ఎలక్షన్ ప్రచారం లో తెలంగాణ లో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

ఓటు కు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీ కి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకదు కానీ ప్రధాని ని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్ మెంట్ ఎలా దొరుకుతుంది. బండి సంజయ్ ఒపెన్గానే రేవంత్ రెడ్డి ని పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్ ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీ లో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటున్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా ? నేను బీజేపీ స్కూలో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీ లో అన్నారు. హైదరాబాద్ లో అన్నది మోడీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడినడు. బీజేపీ లోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టున్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ ని నమ్మకండి..కాంగ్రెస్ ని ఖతం చేసి బీజేపీ లోకి పోతారు. కేసీఆర్ తెలంగాణ కు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సంధర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన నువ్వు తెలంగాణ కు శత్రువు.

ఆంధ్ర ప్రదేశ్ కి చంద్రబాబు నీళ్లు తీసుకెళుతుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంను 4 వ ప్లేస్ కు, జీడీపీ లో 4 వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13 వ స్ధానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువని అన్నారు .

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘాని ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం కూలింది. విమానంలో చాలామంది ప్రయాణికులు ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రమాదం తరువాత ఆకాశంలో దట్టమైన పొగ వ్యాపించింది. టేకాఫ్ కాగానే విమానం కుప్పకూలింది. సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు.. మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. జనావాసాలపై విమానం కూలినట్లు చెబుతున్నారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పుతున్నారు. అహ్మదాబాద్‌లో టేకాఫ్ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విమానం వెనుక భాగం చెట్టును ఢీకొట్టిందని సమాచారం. విమానం అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళుతుండగా. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారని చెబుతున్నారు. అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ప్రయాణీకుల విమానం బోయింగ్ డ్రీమ్‌లైన్ 787 కుప్ప కూలిపోయింది. మధ్యాహ్నం 1:10 గంటలకు అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ తీసుకున్న వెంటనే కూలిపోయింది. టేకాఫ్ తీసుకున్న వెంటనే మేఘానీ ప్రాంతంలో ప్రమాదం జరిగింది కారిడార్

సివిల్ హాస్పిటల్ వరకు గ్రీన్ కారిడార్

సివిల్ హాస్పిటల్ వరకు గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేశారు అధికారులు. మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్ సహా ఇతర ఉన్నతాధికారులు సంఘటన స్థలంలో ఉన్నారు.

అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ వెళ్లే విమానం %ూ×% 171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం వెలుపల కూలిపోయింది. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తి చేశారు. వెంటనే అహ్మదాబాద్ బయలుదేరి వెళ్లారు అమిత్ షా. అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం 171 కూలిపోయిందని ఎయిర్ ఇండియా ధృవీకరించింది. ఈ వినాశకరమైన సంఘటనలో ప్రభావితమైన వారందరి కుటుంబాలతో సంప్రదింపులు జరుగుతున్నట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఈ సమయంలో ప్రాథమిక దృష్టి బాధిత వారందరినీ, వారి కుటుంబాలను ఆదుకోవడం. అత్యవసర ప్రతిస్పందన బృందాలకు సహాయం చేయడానికి, బాధిత వారికి అవసరమైన అన్ని సహాయం, సంరక్షణను అందించడానికి, శక్తి మేరకు ప్రతిదీ చేస్తున్నామని ఎయిర్ ఇండియా తెలిపింది. అత్యవసర కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చి, సమాచారం కోరుకునే కుటుంబాల కోసం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని ఎయిర్ ఇండియా తెలిపింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రతినిధి కీలక ప్రకటన చేశారు. అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ వెళ్లే విమానం %ూ×% 171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం వెలుపల కూలిపోయింది. దీంతో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేశారు. తదుపరి నోటీసు వచ్చే వరకు అన్ని విమాన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయానికి ప్రయాణించే ముందు తాజా అప్‌డేట్స్ కోసం ప్రయాణీకులు తమ తమ విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడుతో మాట్లాడి ప్రమాదం గురించి ఆరా తీశారు. "రక్షణ, సహాయ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు అహ్మదాబాద్ వెళు న్నారని ప్రధానమంత్రికి సమాచారం అందింది. అవసరమైన అన్ని సహాయాలను వెంటనే అందించాలని, పరిస్థితి గురించి క్రమం తప్పకుండా సమాచారం అందించాలని ప్రధానమంత్రి మంత్రిని ఆదేశించారు" అని విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన ప్రదేశంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన ప్రయాణికులను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లడానికి గ్రీన్









కారిడార్‌ను రూపొందిస్తున్నారు. గాయపడిన ప్రయాణికులను ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడంతో అహ్మదాబాద్ విమానాశ్రయ రన్‌వే మూసి వేశారు. దీంతో ఢిల్లీ నుంచి అహ్మదాబాద్ వెళ్లాల్సిన 4 ఇండిగో, 5 ఎయిర్ ఇండియా విమానాలు రద్దు అయ్యాయి. విమాన ప్రమాదంపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసి షాక్‌కు గురయ్యానని కేంద్ర మంత్రి తెలిపారు. వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాని సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విమానానికి కెప్టెన్ సుమీత్ సభర్వాల్ నాయకత్వం వహించారు. ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్ కూడా ఉన్నారని %ణ+జూ% తెలిపింది. విమాన కెప్టెన్ సుమీత్ సభర్వాల్ 8200 గంటల %ూజ% అనుభవం ఉంది. కో-పైలట్‌కు 1100 గంటల విమానయాన అనుభవం ఉంది. %జ% ప్రకారం, విమానం అహ్మదాబాద్ నుండి 1339 %×ూ (0809 ఖజ%)కి రన్‌వే 23 నుండి బయలుదేరింది. రన్‌వే 23 నుండి టేకాఫ్ అయిన వెంటనే, విమానం విమానాశ్రయ వెలుపల నేలపై కూలిపోయింది. ప్రమాద స్థలం నుండి భారీ నల్లటి పొగ వెలువడటం కనిపించింది" అని %ణ+జూ% తెలిపింది. ప్రమాదంపై ఎయిర్ ఇండియా ప్రకటన వెలువడింది. అహ్మదాబాద్-లండన్ గాట్విక్ వెళ్తున్న %ూ×%171 విమానం ప్రమాదానికి గురైందని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రస్తుతం, ఈ సంఘటన గురించి సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా %ష్ట్రజూ://ఖఅఈఅఅఃఖు.ఎఈఎ% , సోషల్ మీడియా %ఞ% హ్యాండిల్ వేదికగా మరిన్ని వివరాలను తెలియజేస్తామని తెలిపింది. ఈ ప్రమాదానికి సంబంధించి సమాచారం అందుకున్న ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సూరత్ నుండి అహ్మదాబాద్ బయలుదేరి వెళ్లారు. యుద్ధ ప్రాతిపదికన తక్షణ సహాయ చర్యలను ప్రారంభించాలని ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సూచనలు ఇచ్చారు. గాయపడిన ప్రయాణీకులకు తక్షణ చికిత్స అందించాలని కూడా ఆయన కోరారు. గాంధీనగర్ నుండి 90 మంది సిబ్బందితో కూడిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం 3 బృందాలను విమానం కూలిపోయిన ప్రదేశానికి పంపారు. వడోదర నుండి మొత్తం 3 బృందాలనుఢీకొట్టి కూలిపోయింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ప్రమాదం సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగింది. విమానాశ్రయ సరిహద్దు సమీపంలోనే విమానం కూలిపోయింది. బయటపడిన ప్రాథమిక చిత్రాలలో, విమానం ముక్కలైపోయినట్లు కనిపిస్తుంది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనస్థలానికి చేరుకుని సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు. విమానం ఒక రెక్క విరిగి పడిపోయినట్లు చిత్రంలో కనిపిస్తుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం, మంటలు కొంతవరకు అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు విమానం విమానాశ్రయం నుండి బయలుదేరుతోంది.

# దేవాదాయ భూముల జోలికొస్తే కఠిన చర్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన మచు భూమిని కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల లో దేవాదాయశాఖ భూమి అన్యాక్రాంతం అవుతున్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.35 ఎకరాలు,33/9 లో 13 ఎకరాలు,33/10 లో 6.23 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్ ఇతరులు రామయ్య చౌదరి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందెవరైన సరే వదిలే ప్రసక్తే లేదని కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కీసర అర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 72"రక్తదాత ప్రాణాలను కాపాడే వ్యక్తితో సమానం." - డాక్టర్ లిల్లీ మేరి

**(రేపు) ప్రపంచ రక్త దాతల దినోత్సవం)**




**హైదరాబాద్ పెన్ పవర్:** అత్యవసర పరిస్థితుల్లో మరొకరి ప్రాణం పోసేది రక్తదానం. దీనిని కృత్రిమంగా ఉత్పత్తి చేయడం సాధ్యపడదు. రక్తదానం ఒక పవిత్ర కార్యం. పోయిన ప్రాణాలను మనము ఎలాగో తీసుకురాలేము. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడే ప్రాణాలను ఒక్కోసారి సాటి మనిషి రక్తముతో కాపాడగల ము. ఇది రక్త దానము తోనే సాధ్యం. పుట్టినరోజులు, పెళ్లిరోజులు చేసుకుంటూ బంధుమిత్రులకు విందు ఇవ్వడం కంటే ఇలాంటి రోజులలో రక్తదానం చేయడం గొప్ప సంతృప్తినిస్తుంది. అయితే దురదృష్టవశాత్తు రక్తదానంపై ప్రజలలో ఇంకా సరైన అవగాహన లేదు. ఎన్నో అపోహలు వెంటాడుతున్నాయి. రక్తదానం చేస్తే లాభాలేంటి అనే అంశాలపై ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా డాక్టర్ పూదోట లిల్లీ మేరి, ప్రిన్సిపల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కొడంగల్ తో ప్రత్యేక కథనం.., విధి వంచితులకు, క్షతగాత్రులకు, ప్రమాదం బారిన పడి అల్లాడే వారిని బతికించడానికి ఇవ్వాల్సింది రక్తం. ఒకప్పుడు రక్తదానం చేయాలంటే భయపడేవారు. ఇప్పుడు రక్తం ఇవ్వడానికి ముందుకు వస్తుండడం శుభపరిణామం. రాష్ట్రంలో ఎంతోమంది దాతలు రక్త నిధి కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి రక్తం అందించి ఎంతో మంది అభాగ్యుల ప్రాణాలు నిలుపుతున్నారు. ప్రాణం నిలపడానికి అవసరమైన ఈ రక్తం గురించి చాలామందికి తెలియదు. అసలు రక్తదానం ఎందుకు చేయాలి. రక్తదానం చేయాలంటే ఎవరిని సంప్రదించాలి.

**ఎవరు రక్తదానం చేయాలి :**

18 నుంచి 65 సంవత్సరాల లోపు ఉండి 45 కిలోల కంటే బరువు ఎక్కువగా ఉన్న ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చు. గతంలో రక్తదానం చేసి ఉంటే మూడు నెలల తర్వాత తిరిగి చేయవచ్చును. రక్తపోటు సాధారణ స్థితిలో ఉన్నవారు, గుండె జబ్బులు లేనివారు రక్తదానం చేయవచ్చును. రక్తదానం చేసినా చేయకపోయినా ప్రతి మనిషి రక్తంలోని జీవకణాల జీవిత కాలము నాలుగు నెలలు మాత్రమే. రక్తదానం చేసిన తర్వాత 24 గంటల లోగా ప్లాస్మా ఏర్పడుతుంది. నాలుగు వారాల్లోగా జీవ కణాలు ఏర్పడతాయి.

**రక్త మార్పిడి ఎందుకు?**

రక్తంలో భాగంగా ఉండే కొన్ని అంశాలు తగ్గిన, శరీరంలో తగినంత రక్తం లేకపోయినా, రక్త మార్పిడి అవసరము. మన రాష్ట్రంలో అత్యవసరంగా రక్తాన్ని ఎక్కించాల్సిన కేసులు ఎక్కువ కావడం గమనార్హం. రక్తం అవసరమైన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, రక్తహీనతతో బాధపడే వారికి, సికిల్ సెల్, తల సేమియా వంటి జన్యు సంబంధ వ్యాధులకు గురైనప్పుడు రక్తమార్పిడి తప్పనిసరి. తల సేమియా వ్యాధిగ్రస్తులకు హిమోగ్లోబిన్ తయారయ్యే జన్యువులు లోపిస్తాయి. వీరికి ప్రతి 20 రోజులకోసారి రక్త మార్పిడి జరగాలి. సికిల్ సెల్, అనీమియా వ్యాధిగ్రస్తులకు ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలోకి మారిపోయి రక్తప్రసరానికి ఆక్సిజన్ సరఫరాకు పనికి రాకుండా పోతాయి. కొంతమంది స్త్రీలలో ప్రసవం తర్వాత పోస్ట్ పార్టం హేమరేజ్ అనే సమస్య వస్తుంది. ఫలితంగా రక్తస్రావ సమస్యకు గురవుతారు. అలాంటి వారికి రక్తమార్పిడి అవసరం అవుతుంది.

**రక్తము రకాలు:**

రక్తంలో నాలుగు గ్రూపులుంటాయి. ఏ, బి, ఓ, ఏబి ఆర్హెచ్ పాజిటివ్ లు, నాలుగు ఓ ప్లస్, ఎ ప్లస్, బి ప్లస్, ఏ బి ప్లస్ లు ఉంటాయి. ఆర్ హెచ్ నెగిటివ్ లు నాలుగు ఓ మైనస్, ఏమైనస్, బి మైనస్, ఏ బి మైనస్ గ్రూపుల వారు. నాలుగు గ్రూపుల వారికి రక్తదానం చేసే అవకాశం

ఉంటుంది. దేశ జనాభాలో రక్తము 1%ఒకటి నుంచి1.5% వరకు అవసరము అవుతుందని సర్వే రిపోర్ట్ లు తెలియజేస్తున్నాయి. కానీ రక్త సేకరణ మాత్రము 0.80% వరకు రక్తాన్ని సేకరిస్తున్నారు. అంటే మన జనాభాలో 0.20% మంది రక్తం దొరకగా మృత్యువాత పడుతున్నారని గణాంకాలు చెప్తున్నాయి. దీనిని బట్టి రక్తదాన ఆవశ్యకత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ జనాభాలో ప్రతి వంద మందిలో 400 నుంచి 450 మందికి ఓ ప్లస్ రక్తము, 200 నుంచి 250 మందికి ఏ ప్లస్ రక్తము, 200 నుంచి 250 మందికి బి ప్లస్ రక్తము, 70 నుంచి 80 మందికి ఏబి ప్లస్ రక్తము, ఒక శాతం చొప్పున నెగటివ్ గ్రూప్ రక్తము ఉంటుంది.

**ఎర్ర రక్త కణాలు:**

రక్తంలో 40- 45 శాతం ఉంటాయి. ఊపిరితిత్తుల నుంచి శరీరంలోని కణాలన్నింటికీ ఆక్సిజన్ తీసుకువెళ్తాయి. తిరిగి కార్బన్డయాక్సైడ్ ను ఊపిరితిత్తులకు మోసుకు వస్తాయి. రక్తము నుంచి వేరు చేసిన తర్వాత 30–35 రోజుల వరకు నిల్వ ఉంటాయి. వ్యాధులు రాకుండా రక్షించేది మాత్రం తెల్ల రక్త కణాలే.

**ప్లాస్మా:**

రక్తంలో 55 నుంచి 60 శాతం వరకు ప్లాస్మాకణాలు ఉంటాయి. రక్తంలో ఉండే ద్రవరూపము ప్లాస్మా. ప్లాస్మాలో 92 శాతం నీరు, ఏడు శాతం ప్రోటీన్లు, ఒక శాతం ఖనిజాలు ఉంటాయి. దీని రక్తం నుంచి వేరు చేసిన తర్వాత ఒక ఏడాది వరకు నిల్వ చేయవచ్చు.

**ప్లేట్లెట్స్ (రక్త కణాలు):**

రక్తము గడ్డ కట్టడానికి, వీటి పరిమాణం తగ్గితే రక్తస్రావాన్ని ఆపడం కష్టం. ప్లేట్లెట్స్ కణాలను తీసిన రోజే అవసరమైన వారికి ఎక్కిస్తారు.

క్రయోప్రెసిపిటేట్ (ఫ్యాక్టర్-8):

హిమోఫిలియా ఉన్నవారికి దీనిని ఎక్కిస్తారు. దీనికి గడ్డ కట్టించే స్వభావం ఉంటుంది.

**రక్తదానం చేయాలనుకుంటే :**

హైదరాబాద్ నగరంలో సుమారు 150 కి పైగా రక్తనిధి కేంద్రాలున్న రక్తనిధి సేకరణకు ప్రభుత్వ ఆసుపత్రులలో గల రక్తనిధి కేంద్రాలకుగాని, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రాలకుగాని, అనుమతి పొందిన రక్త నిధి కేంద్రాలకు మాత్రమే ప్రభుత్వం సేకరణకు అనుమతినిచ్చింది..

**రక్తం అవసరమైతే:**

రక్తం అవసరమైన వ్యక్తులు నగరంలోని అనుమతి పొందిన రక్తం కేంద్రాల నుంచి రక్తాన్ని తీసుకోవాలి. ప్రభుత్వ, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగానూ మిగిలిన వ్యక్తులకు ఏ గ్రూపు రక్తం అయినా 1050 రూపాయలకు ఇస్తారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి




**హైదరాబాద్ పెన్ పవర్:**ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే,రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చు అనే ఉద్దేశంతో "పోలీస్ పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పిల్లలు మన భవిష్యత్తు. వారికి ఇప్పుడు సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో "పోలీస్ పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత" కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

చిన్నారుల్లో రోడ్డు నియమాల పట్ల చైతన్యం పెంపొందించడం,

విద్యార్థులపై జరిగే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడం,విద్యార్థులను వారి ఇంట్లో, సమాజంలో "ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా " మారేందుకు ప్రోత్సహించడం,పోలీసు, విద్యార్థుల మధ్య స్నేహపూరిత సంబంధాన్ని ఏర్పరచడం ఈ కార్యక్రమ0 యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు.

ఈ కార్యక్రమ0 ద్వారా నేటి ను0డి ప్రతి వారం జిల్లాలోని ఒక్కో పాఠశాలకి పోలీసులు వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు నిర్వహించి, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు ,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.

ప్రస్తుత రోజుల్లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక యాక్సిడెంట్ సంభవిస్తుందని ఈ యొక్క ప్రమాదాల ద్వారా చాలా మంది చనిపోవడం జరుగుతుందని ఈ యొక్క ప్రమాదమాలన నివారించడానికి విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఐటికోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.